
మనం
కడప | అన్నమయ్య

# ఉడుమువారిపల్లి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

## ఇద్దరు మృతి, 16 మందికి గాయాలు



వివరాలు 4లో






# మూడు పార్టీల సమన్వయంతో రాజంపేటను అభివృద్ధి చేస్తాం



గొడ్డలి పార్టీ నేతల్లారా కులాల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తే తాటతీస్తాం

మీరు దూరం చేయాలనుకుంటున్న కులాలను మేము మరింత దగ్గర చేర్చుకుంటాం,అభివృద్ధి పథంలో నడిపిస్తాం

రెండేళ్ల ప్రభుత్వ పరిపాలన పై చర్చకు సిద్ధం..వైకాపా నేతలకు సవాల్

రెండేళ్ల విజయోత్సవ సభలో టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు

రాజంపేట మనం న్యూస్ జూన్ 22
మూడు పార్టీల సమన్వయంతో ప్రతినెలా ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని రాజంపేట నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. సోమవారం నాడు స్థానిక ఏ.బి చంద్రారెడ్డి గార్డెన్స్ నందు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రెండేళ్ల విజయోత్సవ సమావేశానికి బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోత రమేష్ నాయుడు గారు/జనసేన సమన్వ యకర్త అధికారి కృష్ణ గార్లతో కలిసి చమర్తి జగన్ మోహన్ రాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం అభివృద్ధి వైపు పయనిస్తుందని తెలియజేశారు. అదేవిధంగా ఆయన మాట్లాడుతూ కొంతమంది వైకాపా గొడ్డలి పార్టీకి చెందిన నాయకులు కులాల మధ్య చిచ్చుపెట్టి రాష్ట్రాన్ని ముక్కలుగా చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని అటువంటి వారిని వదిలిపెట్టబోమని చమర్తి హెచ్చరించారు. అంతేకాకుండా ఆయన మాట్లాడుతూ అన్నమయ్య ప్రాజెక్టును త్వరలోనే పునర్నిర్మాణం చేసి రైతులను అన్ని విధాల ఆదు



కుంటామని జగన్ మోహన్ రాజు తెలియజేశారు. అదేవిధంగా వారు మాట్లాడుతూ కూట మిలోని నాయకులు/ కార్యకర్తలపై వైకాపా నాయకులు ఆరో పణ లు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని అదః పాతాళానికి తొక్కేస్తా మని జగన్ మోహన్‌రాజు హెచ్చరించారు. అదే విధంగా జనసేన పార్లమెంట్ సమ న్వయకర్త అతికారి కృష్ణ మాట్లాడుతూ చంద్రబాబు జైల్లో ఉన్న సమ యంలో ఒక్క నిమిషం ఆలోచన చేయకుండా మా నాయకుడు పవన్ కళ్యాణ్ కూటమి ప్రభుత్వానికి నాంది పలికారు అని తెలియజేశారు. నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు గారి ఆధ్వర్యంలో రాజంపేట నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు ముందు ఉంటామని తెలియజేశారు. అదేవిధంగా బిజెపి రాష్ట్ర ప్రధాన




కార్యదర్శి నాగోత రమేష్ నాయుడు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ/ ముఖ్యమంత్రి చంద్రబాబు/ మంత్రి నారా లోకేష్ సారథ్యంలో రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందని తెలియజేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీల అభ్యర్థుల విజయానికి కూటమిలోని నాయకులు/ కార్యకర్తలు అందరూ నడుం బిగించాలని నాగోతురమేష్ నాయుడు పిలుపునిచ్చారు. అంతకుముందు చమర్తి జగన్ మోహన్ రాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో దాదాపు 800 కోట్లకు పైగా నియోజకవర్గ వ్యాప్తంగా సంక్షేమం/ అభివృద్ధికి వివిధ పనులకు/కేటాయించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజంపేట తాసిల్దార్ /ఎంపీడీవో/ రాష్ట్ర డైరెక్టర్లు/అన్ని మండలాల అధ్యక్షులు/ మార్కెట్ చైర్మన్‌లు/ సింగల్ విండో చైర్మన్లు /సొసైటీ డైరెక్టర్లు/ క్లస్టర్ ఇంచార్జ్‌లు/ యూనిట్ ఇన్చార్జిలు / మాజీ రాష్ట్ర డైరెక్టర్లు / పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్య వైఖరిపై ఆగ్రహం

మురుగునీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు


రాజంపేట పార్లమెంటు జనసేన పార్టీ ఇంచార్జ్ యల్లటూరు శ్రీనివాసరాజుకి వినతిపత్రం

అందజేసిన తాళ్లపాక ఎన్జీవో కాలనీ వాసులు



రాజంపేట మనం న్యూస్ జూన్ 22: కడప జిల్లా రాజంపేట నియోజకవర్గం, తాళ్లపాక పంచాయతీ పరిధిలోని ఎన్జీవో కాలనీలో నెలకొన్న మౌలిక సదుపాయాల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కాలనీ వాసులు నేడు రాజంపేటలోని జనసేన పార్టీ కార్యాలయం యల్లటూరు భవన్ నందు రాజంపేట పార్లమెంటు జనసేన పార్టీ ఇంచార్జ్ యల్లటూరు శ్రీనివాసరాజుని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీలో మార్కెట్ సమీపంలో వర్షపు నీరు, మురుగునీరు నిల్వ ఉండి దుర్వాసన వెదజల్లడంతో పాటు దోమల వ్యాప్తి పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. నిల్వ నీరు బయటకు వెళ్లే మార్గం లేక పోవడంతో పరిసర ప్రాంతాలు మురికి కూపాలుగా మారి ప్రజలు అనారోగ్య సమస్యలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి సంబంధించిన ఫోటోలు, వీడియోలను శ్రీనివాసరాజు గారికి చూపించి తక్షణ చర్యలు తీసుకుని సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాలని కోరారు. అదేవిధంగా, ఎన్జీవో కాలనీ ఏర్పడి దాదాపు 40 సంవత్సరాలు గడిచినా ఇప్పటికీ కాలనీలో నివసిస్తున్న ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు అందుబాటులో లేవని తెలిపారు. సరైన రహదారులు, వీధి దీపాలు, డ్రైనేజీ వ్యవస్థ లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో ప్రజల సమస్యలు రోజురోజుకు మరింత తీవ్రమవుతున్నాయని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను పూర్తిగా విన్న శ్రీ యల్లటూరు శ్రీనివాసరాజు సంబంధిత అధికారుల దృష్టికి ఈ సమస్యలను తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కందనూరు సుబ్బ రాయుడు, లకిడి శంకరరాజు, కుప్పాలరెడ్డి ప్రసాద్, చిన్న వెంకటేష్, మోతుకూరు నాగరాజు, మేడా ద్వారక, సమ్మెట నరేంద్రరాజు పాల్గొన్నారు.





# ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం లాంటిది

– ఎమ్మెల్యే శ్రీధర్, టిడిపి నాయకురాలు ముక్కా వరలక్షుమ్మ –

పెనగలూరు(జూన్ 22),మనంన్యూస్ : ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు వరం లాంటిదని ఎమ్మెల్యే అరవ శ్రీధర్, టీడీపీ నియోజకవర్గ మహిళా నాయకురాలు ముక్కా వరలక్షుమ్మ తెలిపారు. సోమవారం పెనగలూరు మండలంలో పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణి చేశారు. నారాయణ నెల్లూరు కు చెందిన రామిరెడ్డిగారి కృష్ణ ప్రియ రూ. రూ.40,786, నల్లపురెడ్డిపల్లికి చెందిన స్వర్ణలత కు రూ. రూ.50,348, నల్లపురెడ్డిపల్లి దళితవాడకు చెందిన ఒప్పత్తూరు బెని కి రూ.77,900, ఓబిలి కి చెందిన కాలి రాజేంద్రప్రసాద్‌కు రూ.53,734ఓబిలి అత్తిగారి పల్లికి చెందిన కట్టా పద్మావతికి రూ.37,873 కొత్త సింగన మలకు చెందిన గుండ్లూరు లక్ష్మి నరసింహా కు రూ.43,759 శింగారెడ్డి పల్లి కి చెందిన మంజుల రత్నమ్మకు రూ.25,400 కొత్తసింగన మలకు చెందిన శ్రీ లక్ష్మికి రూ. 1,32,466 పెనగలూరుకు చెందిన విజయమ్మకు రూ.40 వేలు, బంట్రోతు బుజ్జమ్మ కు రూ.40వేలు, పసుపులేటి యంగయ్య కు రూ. 68,862 ఓబిలి వెంకట సుబ్బయ్య కు రూ.54,595, మూగవారిపల్లి కి చెందిన బత్తిన వెంకట రెడ్డికి రూ. 66,6695 కట్టావారిపల్లికి చెందిన గంప అంజలీ రూ. 24,010 వెలగచర్ల కు చెందిన నామ రత్నమ్మకు 1,42,290 పందుగోలు రెడ్డయ్యకు రూ.50,786 వివిఎం పురానికి చెందిన సానేపల్లి సుబ్బరామయ్య కు రూ. 40,350 మలిశెట్టి వెంకట నాగమ్మ కు రూ. 20 వేలు, ఉప్పరపల్లికి చెందిన నూక రెడ్డి మౌనిక కు రూ. 74,785లకు చెక్కులను అందించారు. ఈ కార్యక్రమం లో బీఎల్ నరసింహా రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపిటిసి కొత్త బాలకృష్ణ, లేబాక శ్రీనివాసులు రెడ్డి, దాసరి దామోదర్, చక్రంపేట సురేష్ రెడ్డి, నరేష్,మాడ పూరి శ్రీనివాసులు, అమీరుల్లా, కొత్తపల్లి కళా చంద్ర, గోబ్బురి హరి, పాల్ రెడ్డి, రెడ్డయ్య రెడ్డి, రెడ్డివారి పల్లి హరి, మద్దెల ప్రసాద్ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







# ఉడుమువారిపల్లి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం




## ఇద్దరు మృతి, 16 మందికి గాయాలు

పుల్లంపేట జూన్ 22 మనం న్యూస్ : పుల్లంపేట మండల పరిధిలోని ఉడుమువారిపల్లి గ్రామ సమీపంలో కడప--చెన్నై ప్రధాన రహదారిపై ఆదివారం అర్ధరాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా, 16 మంది గాయపడ్డారు. పోలీసుల వివరాల ప్రకారం, తిరుపతి నుంచి కడప వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సును ఎర్రగుంట్ల నుంచి చెన్నై వైపు వెళ్తున్న లారీ ఎదురుగా ఢీకొట్టింది. లారీ డ్రైవర్ కొమ్ము నాగేంద్ర నిద్రమత్తులో వాహనం నడపడం వల్లే ప్రమాదం జరిగినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది. ప్రమాద తీవ్రతకు బస్సు కుడి భాగం పూర్తిగా దెబ్బతింది. బస్సులో కుడి వైపు కూర్చున్న ప్రయాణికుల్లో 16 మందికి తీవ్ర గాయాలయ్యాయి. ఒక సంవత్సరం వయస్సు గల బాలుడు సంఘటన స్థలంలోనే మృతి చెందగా, తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్న కె. జస్విక (16) అనే బాలిక తిరుపతిలో చికిత్స పొందుతూ మృతిచెందింది.

సమాచారం అందుకున్న కోడూరు రూరల్ సీఐ డి. శ్రీనివాసులు సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని అంబులెన్సులు, పోలీసు వాహనాల ద్వారా రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, అనంతరం మెరుగైన చికిత్స కోసం తిరుపతిలోని రుయా (రిమ్స్) ఆసుపత్రికి పంపించారు. ప్రమాదంలో ఇంద్రసేనారెడ్డి, బస్సు డ్రైవర్‌తో పాటు ప్రయాణికులు శకామణి, సంధిరెడ్డి ఉదయశ్రీ, రేవూరి ప్రభాకర్‌రావు, బండ భవాని, బాలరాజు తదితరులు తీవ్రంగా గాయపడి వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు కోడూరు రూరల్ సీఐ డి. శ్రీనివాసులు తెలిపారు. లారీ డ్రైవర్ నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణమా అనే కోణంలో పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు.

# పుల్లంపేట పీహెచ్‌సీని సందర్శించిన డీఎంహెచ్‌ఓ డాక్టర్ బాలకృష్ణ నాయక్






పుల్లంపేట జూన్ 22 మనం న్యూస్: తిరుపతి జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ బాలకృష్ణ నాయక్, డీఎస్‌వో డాక్టర్ జతీంద్ర, డీసీహెచ్‌ఎస్ ఎస్. ఆనంద్ కుమార్‌తో కూడిన బృందం పుల్లంపేట మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక వైద్యాధికారులు డాక్టర్ ఎస్. శేఖర్, డాక్టర్ ఎస్. అశ్విని చంద్ర మరియు వైద్య సిబ్బందితో కలిసి ఆసుపత్రిలో అందిస్తున్న సేవలను సమీక్షించారు. ఓపీ, ఐపీ సేవలు, ఈహెచ్‌ఆర్, ఈ–ఔషధి, ఐవీఆర్‌ఎస్ వినియోగ శాతాన్ని మరింత పెంచాలని, ఆసుపత్రి ప్రసవాల సంఖ్యను పెంచేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అదేవిధంగా సిబ్బంది సమయపాలనపాటించాలని, హాజరు రిజిస్టర్, స్టాక్ రిజిస్టర్, ల్యాబ్ రిజిస్టర్‌తో పాటు ఇతర రికార్డులను పరిశీలించారు. ఆసుపత్రిలో నిర్వహణ, సేవలపై సంతృప్తి వ్యక్తం చేస్తూ సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కంటి వైద్యుడు ఓబులేసు పిహెచ్సి సిబ్బంది ఫార్మసిస్ట్ కృష్ణయ్య మహేష్ .సుబ్బారెడ్డి. ప్రసన్నకుమార్ స్వర్ణ లత లక్ష్మీనారాయణమ్మ పాల్గొన్నారు.

# పెద్ద వంక వాగు శుభ్రం పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన ఎమ్మెల్యే అరవ శ్రీధర్, ముక్కా వరలక్ష్మి





ఓబులవారిపల్లి, జూన్ 22, మనం న్యూస్
రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం ముక్కవారిపల్లి పంచాయతీ పరిధిలోని పెద్దఓరంపాడు చెరువుకు నీటి ప్రవాహం సక్రమంగా చేరేలా పెద్ద వంక వాగు శుభ్రత పనులు జలధార కార్యక్రమంలో భాగంగా రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ ,రైల్వే కోడూరు నియోజకవర్గం టీడీపీ పార్టీ ఇంచార్జ్ మరియు కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి ముక్కా వరలక్ష్మి పాల్గొని కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు . ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రైతన్నల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారు. వినూత్నమైన కార్యక్రమాలతో రైతులకు వ్యవసాయానికి అవసరమైన ఆధునిక వసతులు అందేలా చర్యలు చేపడుతున్నారు. చెరువులు, కాలువలు, వాగులను పునరుద్ధరించడం ద్వారా వర్షపు నీరు వృథా కాకుండా భూగర్భ జలాల పెరుగుదలకు తోడ్పడుతుంది.కూటమి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో నీటి వనరుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ జలధార కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేస్తోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముక్కా వరలక్ష్మి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల అభివృద్ధి కోసం పలు సంక్షేమ కార్యక్రమాలను చేపడుతోంది. చెరువుల మరమ్మత్తులు కాలువల సుద్రాలు వంటి కార్యక్రమాలను ఎప్పటికప్పుడు జలదార కింద చేపట్టి నీటి ఎద్దడి లేకుండా నివారిస్తుంది.చెరువుకు నీటి ప్రవాహం మెరుగుపడటంతో రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎన్డీఏ కూటమి నాయుకులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగిలి వ్యక్తికి గాయాలు



ముద్దనూరు, జూన్, 22, (మనం న్యూస్):
మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని నాలుగు రోడ్ల కూడలి సమీపంలో పులివెందుల రహదారిలోని ఓ కాళీ స్థలంలో జెసిబి సహాయంతో కంప చెట్లను తొలగిస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు చెట్లకు తగులుకొని తెగిపడి రాయపాటి బాబయ్య పై పడి తీవ్ర గాయాలైన ఘటన సోమవారం చోటుచేసుకుంది. స్థానికుల సమాచారం మేరకు బాబయ్య అతని కొడుకు కులాయప్ప చెట్లను తొలగిస్తుండగా విద్యుత్ తీగలు తెగిపడి బాబయ్య మీద పడడంతో కొడుకు కులాయప్ప రక్షించబోయి అతనికి కూడా గాయాలయ్యాయని ఇద్దరినీ ప్రైవేట్ వాహనంలో ప్రొద్దుటూరు తరలించి అక్కడ నుంచి మెరుగైన వైద్యం కొరకు కడప కు తరలించినట్లు పేర్కొన్నారు.


# బహిరంగంగా మద్యం సేవిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు

: ఎక్సైజ్ సీఐ టి కె తులసి :



రైల్వేకోడూరు, జూన్ 22, మనం న్యూస్ : తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గ పరిధిలో ఎక్కడైనా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే చట్టపరమైన చర్యలు చేపడతామని ఎక్సైజ్ సీఐ టి కె తులసి తెలియజేశారు. పత్రికా ప్రకటన ద్వారా ఎక్సైజ్ సీఐ టి కే వివరాల మేరకు రైల్వేకోడూరు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం నేరంగా పరిగణిస్తామని అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేస్తూ కోడూరు పట్టణ పరిధిలో గత నాలుగు రోజుల నుండి బహిరంగ ప్రదేశములలో దాడులు నిర్వహించి బహిరంగ ప్రదేశంలో మద్యం సేవిస్తున్న ఆరుగురు వ్యక్తులపై కేసులు నమోదు చేసి అరెస్టు చేయడం జరిగిందని తెలియజేశారు. అంతేకాకుండా మద్యం దుకాణంలో అనుమతి ఇచ్చిన పర్మిట్ రూములలో మాత్రమే మద్యం సేవించేందుకు అనుమతి ఉందని, బహిరంగ ప్రదేశములలో మద్యం సేవిస్తే చట్ట ప్రకారం చర్యలు కేసులు నమోదు చేస్తామని శిక్షలు అమలు అవుతాయని ఈ ప్రకటన ద్వారా తెలియజేశారు.


# సమర్థులకు సముచిత స్థానం: జోగినేని మణి




రైల్వే కోడూరు, జూన్ 22, మనం న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జనసేన పార్టీ సమాచార సేకరణ కమిటీ నియామకంలో భాగంగా సోమవారం రాజం పేట పార్లమెంట్ పరిశీలకులు గా రాష్ట్ర జనసేన ప్రోగ్రామింగ్ కమిటీ చైర్మన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ హోసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కళ్యాణం శివ శ్రీనివాస్ పై ఎంతో నమ్మకంతో నియమించిన మన ఆది నాయకులు కొణిదెల పవన్ కళ్యాణ్‌కి హృదయ పూర్వక ధన్యవాదములు తెలియజేస్తున్నానని జనసేన పార్టీ రాయలసీమ జోన్ కన్వీనర్ జోగినేని మణి తెలియజేశారు.

# ఘనంగ శ్రీ మల్లికార్జున స్వామి వార్షికోత్సవ వేడుకలు

## ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే అరవ శ్రీధర్, ముక్కా వర లక్షుమ్మ



పెనగలూరు, మనంన్యూస్: పెనగలూరు మండలం కాకర్లవారిపల్లి వడ్డిపల్లి గ్రామంలో వెలసిన శ్రీ మల్లికార్జున స్వామి వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ మహోత్సవాల్లో రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ , రైల్వే కోడూరు నియోజకవర్గం టీడీపీ పార్టీ మహిళా నాయకురాలు ముక్కా వరలక్షుమ్మ పాల్గొని ప్రత్యేక పూజల చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ను, ముక్కా వర లక్షుమ్మ, దాసరి దామోదర్‌నాయుడును గ్రామప్రజలు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కే ఎన్ ఆర్, చక్రంపేట సురేష్ రెడ్డి, కూటమి నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు మరియు భక్తులు పాల్గొన్నారు.





# అవినీతి అక్రమాలకు.. గొడ్డలిపార్టీ, బ్రాండ్ అంబాసిడర్

**రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య**

ఒంటిమిట్ట జూన్ 22(మనం న్యూస్) :రాష్ట్రంలో అవినీతి అక్రమాలకు భూ కబ్జాలకు, ప్రకృతి వనరుల దోపిడీకి గొడ్డలి పార్టీ బ్రాండ్ అంబాసిడర్ అని, వారి నిరసనలకు కూటమి ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిన అవసరం లేదని రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య అన్నారు. ఈ రెండేళ్లలో ప్రధానమైన పది రంగాలలో జరిగిన అభివృద్ధిపై ప్రగతి నివేదికను తయారు చేసేందుకు ,రాష్ట్ర మంత్రులు ముఖ్య అధికారులతో ముఖ్యమంత్రి కమిటీనీ నియమించడం హర్షినీయ మన్నారు. భారత దేశంలో పేదలకు 4000 రూపాయల నుంచి 15000 వరకు ఆర్థిక సహాయం అందిస్తున్న ఏకైక ప్రభుత్వం అది కూటమి ప్రభుత్వం మాత్రమేనని మాజీ డైరెక్టర్ అన్నారు. రాష్ట్రంలో రెండేళ్లలో జరిగిన అభివృద్ధిపై సీనియర్ నాయకులతో కలిసి స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో ఉద్యోగులకు జీతాలు ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితి. నేడు ప్రతి నెల ఒకటో తారీకు ఉద్యోగస్తుల జీతాలు అందుతున్నాయన్నారు. గత ప్రభుత్వంలో అభివృద్ధి అనేది అంధకారంగా మారింది. పెట్టుబడులు పెట్టాలని వచ్చే పారిశ్రామికవేత్తలు ఇక్కడ రాచకం చూసి పక్క రాష్ట్రాలకు పారిపోయారని అన్నారు. జగన్ రెడ్డి ప్రభుత్వంలో ఏం అభివృద్ధి జరిగిందో చెప్పలేని స్థితిలో ఆ పార్టీ నాయకులు ఉన్నారన్నారు. ఇకపోతే రాజంపేట నియోజకవర్గంకు సంబంధించి వైఎస్సార్ పార్టీ చేతకాని తనం వల్ల, నాయకుల నిర్వాకం వలన , వారి ఇసుక దోపిడీ వలన అన్నమయ్య ప్రాజెక్టు వరదలకు కొట్టుకుపోయింది. వందలాది ప్రాణాలు వరదనీటికి బలయ్యాయి. అలాగే నియోజవర్గంలో వైయస్సార్ పార్టీ నాయకులు చేసిన భూకబ్జాలో వేల ఎకరాల ప్రభుత్వ భూమి అక్రమార్కుల చేతుల్లోకి వెళ్లిపోయింది. ఇది వైయస్సార్ పార్టీ నాయకులు చేసిన ఘనకార్యం అన్నారు. భూ కబ్జాకు గురైన భూములను పేదలకు పంచుతామనే విషయంలో కృత నిశ్చయంతో తాము పనిచేస్తున్నామని త్వరలో ఆ వివరాలు వెల్లడించడం జరుగుతుందని వెంకట నరసయ్య అన్నారు. ప్రధానంగా జగన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో , అప్పటి నాయకుల స్వార్థం వలన నియోజవర్గానికి రావాల్సిన మెడికల్ కాలేజీ, జిల్లా కేంద్రం రాకుండా వెళ్లిపోయాయి. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో వైఫల్యాలు వారి హయాంలోనే జరిగాయి. కానీ నేడు కూటమి ప్రభుత్వ హయాంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని వైయస్సార్ పార్టీ రాజంపేట ఎంపీలు ,ఎమ్మెల్యే, రోడ్డు కెక్కి వెన్నుపోటుకు రెండు ఏండ్లు, అనే కార్యక్రమం నిర్వహించడం సిగ్గుచేటు అని దుయ్యబెట్టారు. కాగా కూటమి ప్రభుత్వం తమ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా, ప్రజలకు ఇచ్చిన ఆరు వాగ్దానాలను నెరవేర్చడం జరిగిందన్నారు. ఈ ప్రభుత్వ హయాంలో నూతనంగా 23 లక్షల కోట్ల రూపాయల నూతన పెట్టుబడులు రాష్ట్రంలోకి వెలువల వచ్చాయి. దేశ చరిత్రలో ఇదొక నూతన రికార్డు. అంతేకాకుండా సుమారు 21 లక్షల నూతన ఉద్యోగ అవకాశాలు ఏర్పడ్డాయి. చంద్రబాబు నాయుడు గారి పరిపాలన దక్షత వలనే ఇది సాధ్య పడిందని వెంకట నరసయ్య ప్రశంసలు కురిపించారు. ఈరోజు జగన్ రెడ్డి హయాంలో నిర్లక్ష్యానికి గురికాబడిన పోలవరం ప్రాజెక్ట్ ,రాజధాని అమరావతి, నూతన పరిశ్రమల ఏర్పాటు విద్యాసంస్థల ఏర్పాటు శరవేగంతో ముందుకు వెళ తున్నాయి.

ఓర్వలేని వైయస్సార్ పార్టీ తప్పుడు ఆరోపణలతో తప్పుడు ఆందోళనలు చేపట్టడం సిగ్గుచేటు అని అన్నారు. రాష్ట్రంలో శాంతియుత వాతావరణాన్ని చెడగొట్టేందుకు కుల మత విద్వేషాలను వైయస్సార్ పార్టీ రెచ్చగొట్టడం దారుణం అన్నారు. నిన్నటికి నిన్న కాపు నేతలు బొత్స ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వంపై నిప్పులు జరగడం వైయస్సార్ పార్టీ వారి కుల రాజకీయాలకు పరాకాష్టన్నారు. అధికార పార్టీ నాయకులు ఆరోపణలు చేసేటప్పుడు మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా మాట్లాడాలని బొత్స సత్యనారాయణ హెచ్చరికలు కూటమి ప్రభుత్వానికి జారీ చేయడం సిగ్గుచేటు అని అన్నారు. అధికారం లేకపోయినా నోటికి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్న వైఎస్సార్సీపి నాయకులకు ఈ హెచ్చరికలను చేయాలని బొత్స సత్యనారాయణకు వెంకట నరసయ్య సూచించారు. బుడ్డ బెదిరింపులు చేస్తే కూటమి ప్రభుత్వం లొంగదని అన్నారు. వైయస్సార్ పార్టీ నాయకులు వారి ఐదేళ్ల ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిపై బహిరంగ ప్రకటన చేయాలని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి సీనియర్ నాయకులు మామిళ్ళ ఈశ్వరయ్య పామూరు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# కులాలను రెచ్చగొట్టి విడగొట్టడమే వైసీపీ నైజం: ఎమ్మెల్యే అరవ శ్రీధర్



చిట్వేలి జూన్ 22 మనం న్యూస్ ప్రతినిధి: చిట్వేలీ స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో జరిగిన పత్రికా సమావేశంలో రైల్వేకోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర పత్రికాసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మా అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ప్రజా సంక్షేమ అభివృద్ధి పాలన స్పీడ్ ను చూసి ఓర్వలేక కులాలను రెచ్చగొట్టి విడగొట్టడమే ధ్యేయంగా పెట్టుకొందని అరవ శ్రీధర్ ఘాటుగా స్పందించారు. దేశం, సమాజం బాగుండాలని అనుకునే వాడిని కులాల చట్రంలో బందించవద్దు అని పవన్ కళ్యాణ్ చెప్పిన మాటలను వక్రీకరించి వైసీపీ నేతలు తప్పుగా చూపుతున్నారు. శ్రీ కాళహస్తిలో జనసేన కార్యకర్త కొట్టె సాయిని పోలీసు అధికారి కొడితే మా నాయకుడు వెళ్లి పరామర్శిస్తే కూడ మాట్లాడుతున్న వైసీపీ కుహనా మేధావులకు ఒక్కటే చెబుతున్న కొట్టె సాయి కొరకు తిరుపతి వచ్చి ఎస్పీతో మాట్లాడి ధైర్యం చెప్పడం సాయి ఒక్కడికే కాదు యావత్ జనసేన శ్రేణులకు మా అధ్యక్షుడు ఇచ్చిన ధైర్యం అన్నారు. ఈ రోజు అదే కొట్టె సాయి అనే ఒక సామాన్య కార్యకర్తను శ్రీకాళహస్తి ఛైర్మెన్ అందలం ఎక్కించారు. పవన్ కళ్యాణ్. జగన్ మోహన్ రెడ్డి అస్తాయి పదవి ఒక కార్యకర్తకైనా ఇచ్చాడా, ఇవ్వగలడా అని సూటిగా ప్రశ్నించారు. కాపులకు వైసీపీ చేసింది శున్యమని ఇదేళ్ల వైసీపీ పాలనలో కాపు కార్పొరేషన్ను నిర్వీర్యం చేశారని, కాపు కల్యాణ మండపాల నిర్మాణం ఆపేశారని, కాపు విద్యార్థులకు స్కాలర్ షిప్పులు, విదేశీ విద్యకు సహకరించ లేదని దుయ్యబట్టారు. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకుని ఈ కులాల కార్చిచ్చును ఆపాలని లేకుంటే 11 నుంచి శున్యానికి పడిపోవడం తథ్యమని హితవు పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర మాట్లాడుతూ కులం లేదు అంటూ పవన్ కళ్యాణ్ గారు పిఠాపురంలో ఎందుకు పోటీ చేశారు అనే వైసీపీ వితండవాదులకు సూటిగా బదులిస్తూ మీ నాయకుడు జగన్ రెడ్డి పులివెందులలోనే ఎందుకు పోటీ చేస్తున్నారు మరో చోట పోటీ చేయచ్చు కదా అని ప్రశ్నిస్తూ మా నాయకుడు పిఠాపురం వదలి రాయలసీమలో వెంకటేశ్వర స్వామి సన్నిధిలో తిరుపతిలో పోటీ చేస్తారు మా నాయకుడిపై పోటీ చేసే సత్తా మీ జగన్ రెడ్డికి ఉందా అని సవాల్ విసిరారు. కాపులకు (ఈ.డబ్ల్యూ.ఎస్) రిసర్వేషన్ ఇచ్చేది లేదు అని జగన్ రెడ్డి సామర్లకోటలో ప్రకటించినప్పుడు ఈ వైసీపీ నాయకులు ఎందుకు మాట్లాడలేదు కాపులకు అన్యాయం చేస్తూనేఉన్న జగన్ రెడ్డి దగ్గర ఎందుకు పాలేర్లు గా ఊడిగం చేస్తున్నారో తెలపాలన్నారు. ఆఖరికి మా ఊరికి రోడ్డు వేయండి అని అడిగిన వెంగయ్య అనే కాపు యువకుడిని ఆ నాటి ఎమ్మెల్యే అమ్మ, ఆలి అని బూతులు తిట్టాడు ఆ వేదనతో వెంగయ్య చనిపోతే ఈ వైసీపీ కాపునేతలు ఎందుకు సమావేశం నిర్వహించలేదు, కోనసీమలో కాపు ఇళ్లమీద దాడులు చేస్తే మీరు ఎక్కడున్నారు అని నిలదీశారు. చివరగా మీరు ఎన్ని మీటింగులు పెట్టిన ఎన్ని పగటివేశాలు వేసిన, పొర్లుదండాలు పెట్టిన నిజాయితి పరుడైన పవన్ కళ్యాణ్ గారితోనే కాపులు నడుస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాదాసు నరసింహ, మద్దూరి మన్మథ, పెద్దంగారి సాయి, కావేరి అవినాష్, మాదాసు శివ, ఆనందల తేజ, కొనిశెట్టి చక్రి, సువారపు హరిప్రసాద్, మాదినేని రాజా, తదితర జనసేన మరియు కాపు యువత, పాల్గొన్నారు.

# బాధితులకు న్యాయం చేస్తాం : జిల్లా ఎస్పి

నెల్లూరు మనంన్యూస్: ప్రజా సమస్యలను సత్వరంగా పరిష్కరి ంచడంతో పాటు, ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా విచారించి న్యాయం చేయాలని జిల్లా ఎస్పి డా. అజిత వేజెండ్ల సంబం ధిత అధికారులను ఆదేశించారు. ప్రజా వినతులు పునరావృతం కాకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.

సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పి మరియు ఇతర అధికారుల సమక్షంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి 162 ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి ముఖ్య సూచనలు చేశారు. ప్రజా ఫిర్యాదుల పట్ల ఎలాంటి అలసత్వం ప్రదర్శించరాదు. ప్రజలతో మర్యాద పూర్వకంగా, జవాబుదారీతనంతో వ్యవహరించాలి. ప్రతి పిటిషన్ను సమగ్రంగా విచారించి త్వరితగతిన పరిష్కరించాలి. బాధితులకు చట్టపరమైన న్యాయం అందేలా చర్యలు చేపట్టాలి అని అన్నారు.

# 11 ఏళ్ల పిల్లలకు స్మార్ట్‌ఫోన్ ఇవ్వొచ్చా? అంటే ఏఐ సమాధానం ఇదీ!

-11 ఏళ్ల పిల్లలకు స్మార్ట్‌ఫోన్ ఇవ్వడంపై పెరుగుతున్న ఆందోళన
-చాట్ జీపీటీని అడిగితే, ఐదు సంకేతాలు గమనించాలని సూచన
-మూడింటికి పైగా నెగెటివ్ సంకేతాలు కనిపిస్తే ఇవ్వకపోవడమే మంచిదని సూచన




పదకొండేళ్ల ప్రాయంలో పిల్లలకు స్మార్ట్‌ఫోన్‌లు ఇవ్వాలా వద్దా అనే అంశంపై తల్లిదండ్రులలో ప్రస్తుతం తీవ్ర చర్చ జరుగుతోంది. తోటి స్నేహితుల ఒత్తిడి, పాఠశాల గ్రూప్ చాట్స్ వంటి కారణాలతో పిల్లలు ఫోన్ల కోసం పట్టుబడుతుండగా, ఇది వారి ఎదుగుదలపై ప్రతికూల ప్రభావం చూపుతుందని నిపుణులు, ఇటీవలి పరిశోధనలు హెచ్చరిస్తున్నాయి. కేవలం వయసును మాత్రమే కాకుండా, పిల్లల ప్రవర్తనా సంసిద్ధతను ప్రామాణికంగా తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. “11 ఏళ్ల లోపు పిల్లలకు స్మార్ట్‌ఫోన్ ఇవ్వవచ్చా?” అని ఏఐ టూల్ ‘చాట్‌జీపీటీ’ని బెంగళూరుకు చెందిన ఉద్యోగి ఒకరు విశ్లేషించగా, పిల్లల్లో ఈ క్రింది ఐదు సంకేతాలను గమనించాలని అది సూచించింది.

1. మారాం చేయకుండా డివైజ్‌ను తిరిగి ఇచ్చేయడం
2. స్క్రీన్ అందుబాటులో లేకపోయినా సమయాన్ని ఉల్లాసంగా గడపగలగడం
3. స్నేహితుల ఒత్తిడికి తలొగ్గకుండా ఉండటం
4. తమ ఫోన్ వాడకం గురించి ఏ విషయాలూ దాచకుండా బహిరంగంగా చెప్పడం
5. సమయ పరిమితులను అంగీకరించడం...

వీటిలో కనీసం మూడు అంశాల్లో ప్రతికూలతలు కనిపిస్తే, పిల్లలకు స్మార్ట్‌ఫోన్ ఇచ్చే విషయంలో తల్లిదండ్రులు పునరాలోచించుకోవాలని చాట్‌జీపీటీ పేర్కొంది.

ఈ అభిప్రాయాలకు ఇటీవలి పరిశోధనలు సైతం బలం చేకూరుస్తున్నాయి. 11 ఏళ్లలోపే వయసులోనే స్మార్ట్‌ఫోన్ వాడటం మొదలుపెట్టిన పిల్లల్లో డిప్రెషన్, ఊబకాయం, నిద్రలేమి వంటి సమస్యలు అధికంగా ఉన్నట్లు ఓ అధ్యయనంలో తేలింది. ముఖ్యంగా బాలికలలో ఆత్మహత్య ఆలోచనలు, మానసిక అస్థిరత వంటి ఆందోళనకర ధోరణులు పెరుగుతున్నట్లు ఈ నివేదికలు వెల్లడిస్తున్నాయి.

ఈ నేపథ్యంలో, పిల్లలకు నేరుగా స్మార్ట్‌ఫోన్ ఇచ్చే కంటే సమాచార మార్పిడి కోసం తొలుత బేసిక్ ఫోన్ లేదా స్మార్ట్‌వాచ్‌లను అందించడం సురక్షితమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. రాత్రి వేళల్లో ఫోన్‌ను బెడ్‌రూమ్‌కు దూరంగా ఉంచడం, భోజన సమయంలో ఫోన్ వాడకాన్ని నిషేధించడం, వినోదం కోసం రోజుకు 60 నుంచి 90 నిమిషాలకు మించి అనుమతించకపోవడం వంటి కఠినమైన నిబంధనలను తప్పనిసరిగా అమలు చేయాలని వారు తల్లిదండ్రులకు సూచిస్తున్నారు.